ఈనాడు

Date: 21/12/2022

# డాటా వినియోగంపై ట్రిపుల్ఐటీలో అంతర్జాతీయ సదస్సు

ఈనాడు, హైదరాబాద్: డాటా వినియోగంలో ఎన్నో సవాళ్లు ఎదురవుతున్నాయని పరిశోధకులు అభిప్రాయపడ్డారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పరిష్కారాలను గుర్తించాలన్నారు. బిగ్ డాటా అనలైటిక్స్‌పై 4 రోజుల అంతర్జాతీయ సదస్సు గచ్చిబౌలి ట్రిపుల్ఐటీలో మంగళవారం ప్రారంభమైంది. సమాచార మార్పిడి, గోప్యత, డాటా లభ్యత, కంప్యూటింగ్ టూల్స్, స్టోరేజ్ మోడల్స్, భవిష్యత్తులో పరిశోధనలపై చర్చించనున్నారు. బెంగళూరు ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ నుంచి వై.నరహరి, మున్సోరి యూనివర్సిటీకి చెందిన సంజయ్‌మ్యాడ్రియా, బఫాలో అండ్ ఫిలిప్పీన్ ఫార్నియర్ ప్రతినిధి రాజ్‌శర్మన్, చైనాలోని షెంజె వర్సిటీ ప్రతినిధి వైగర్ పాల్గొంటున్నారు. బ్యాంక్ ఆఫ్ అమెరికా ప్రతినిధి శ్రీధర్ విశ్వనాథన్, ట్రిపుల్ఐటీ ఆచార్యుడు ఎస్.బాపిరాజు ప్రసంగిస్తారు.

సాక్షి

Date: 21/12/2022

# ట్రిపుల్‌ఐటీలో బిగ్‌డేటా అనలిటిక్స్ సదస్సు

రాయదుర్గం: ట్రిపుల్‌ఐటీ హైదరాబాద్‌లో బిగ్ డేటా అనలిటిక్స్ పదవ అంతర్జాతీయ సదస్సు కొనసాగుతోంది. స్టోరేజ్ మోడల్స్, డేటాయాక్సెస్, కంప్యూటింగ్ నమూనాలు, విశ్లేషణలు, ఇన్ఫర్మేషన్ షేరింగ్, గోప్యత, మైనింగ్ అల్గారిథమ్‌ల రీ డిజైనింగ్‌పై అనుభవాలు, ఆలోచనలను పంచుకోవడానికి పరిశోధకులు, పరిశ్రమ అభ్యాసకుల కోసం ఈ సమావేశం ఏర్పాటు చేశారు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ బెంగళూరు ప్రొఫెసర్ వై నరహరి, యూఎస్‌ఏలోని మిస్సోరి యూనివర్సిటీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రొఫెసర్ సంజయ్ మాడ్రియా, చైనా ప్రొఫెసర్ రాజ్‌శర్మన్, బ్యాంక్ ఆఫ్ అమెరికా ప్రతినిధి శ్రీధర్ విశ్వనాథన్, ట్రిపుల్‌ఐటీ ప్రొఫెసర్ ఎస్ బాపిరాజు ప్రత్యేక ప్రసంగం చేశారు. ఈ సదస్సులో ఇప్పటి వరకు 14 పరిశోధక పేపర్లను సమర్పించారు. కాగా ఈ సదస్సు గురువారంతో ముగుస్తుంది.